www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 151 | హైదరాబాద్ | మంగళవారం | 19-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్

## తెలంగాణలో సంస్కరణలు.. దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి

**హైదరాబాద్ ఆగస్టు 18 (సిద్దిపేట పవర్):**

తెలంగాణలో చేపడుతున్న సంస్కరణలు, నిర్ణయాలు.. దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా కులగణన చేపట్టామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేశామని తెలిపారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు దేశంలోనూ అమలుకు దారి తీశాయని వివరించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను ప్రతి గ్రామం, ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రభుత్వం తెలంగాణలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తోందని వివరించారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతం సామాజిక న్యాయమని తెలిపారు



# ఆఫీసు సర్కారీ.. కాంగ్రెస్ సవారీ.. ప్రజాధనంతో ట్రోలింగ్ పైత్యం!

- పార్టీ సోషల్‌మీడియాకు కేరాఫ్‌గా ప్రభుత్వ కార్యాలయాలు
- హెచ్‌జీసీఎల్, హాకాభవన్ కేంద్రంగా ఫేక్ పోస్టుల తయారీ!
- పార్టీ సోషల్ మీడియా బృందాలకు ప్రత్యేకంగా సదుపాయాలు
- ఏకంగా కార్పొరేషన్ చైర్మన్ల నేతృత్వంలో ఫేక్‌న్యూస్ ఫ్యాక్టరీలు
- విచ్చలవిడిగా నకిలీ ఖాతాలు, పేజీలు సృష్టించి దుష్ప్రచారం
- కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ కీలక నాయకులే లక్ష్యంగా దాడి
- రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిత్వ హననం చేసేలా పోస్టులు
- ప్రజాధనం లూటీ.. ప్రజాస్వామ్యం ఖూనీపై విమర్శల వెల్లువ

ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేసే కేంద్రాలుగా ఉండాలి. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలి. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్వచనాన్ని తిరగరాసింది. హెచ్‌జీసీఎల్ (హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్) కార్యాలయాన్ని, హాకా భవన్‌లోని టీఎస్‌టీఎస్ ఆఫీస్‌ను తమ విషప్రచార కేంద్రాలుగా మార్చేసిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ చైర్మన్ల సారథ్యంలో ప్రత్యేక సోషల్ మీడియా బృందాలు ఏర్పాటు చేసిందని, వారు ప్రభుత్వ వసతులు వాడుకుంటూ నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, పేజీలు, యూట్యూబ్ చానళ్లను నిర్వహిస్తున్నారని చర్చ జరుగుతున్నది.




**హైదరాబాద్ ఆగస్టు 18 (సిద్దిపేట పవర్):**

మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ కీలక నేతలను రాజకీయంగా ఎదుర్కోలేకపోతున్న కాంగ్రెస్.. వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి దిగుతున్నది. ఈ మేరకు కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగాలతో నకిలీ, మకిలి వార్తల ను తయారుచేస్తున్నది. అయితే ఇందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని, సర్కారు కార్యాలయాలను వాడుకుంటుండటం వివాదాస్పదం అవుతున్నది. కాంగ్రెస్ అనుకూల వీడియోలే కాకుండా, బీఆర్ఎస్ నాయకులపై అభ్యంతరకర పోస్టులు రూపొందిస్తున్నది. ఈ విచ్చలవిడి ప్రచారానికి ప్రభుత్వ వసతులు వాడుకోవడం అనైతికం మాత్రమే కాదని, చట్టరీత్యా నేరమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ అడ్డాగా మార్చుకున్న ముఖ్య భవనాల్లో 'హెచ్‌జీసీఎల్' ఒకటని తెలిసింది. నానక్‌రాంగూడలో ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న ఈ ప్రభుత్వ కార్యాలయంలో 'మైండ్‌షేర్'

..మిగతా 2లో

# హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవితలది కీలక పాత్ర

## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి

- హెచ్‌సీఏ అవకతవకల్లో క్విడ్ ప్రోకో జరిగిందన్న గురువారెడ్డి
- సీఐడీ దర్యాప్తులో చాలా విషయాలు వెలుగులోకి వస్తున్నాయని వెల్లడి
- కేటీఆర్ బంధువు రాజ్ పాకాలకు టిక్కెట్ల కాంట్రాక్టు ఇచ్చారని విమర్శ



**హైదరాబాద్ ఆగస్టు 18 (సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఇటీవలే అవినీతి ఆరోపణలతో వార్తల్లో నిలుస్తోంది. ఈ వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత పాత్రపై ఇప్పుడు నిప్పులాగుతున్న ఆరోపణలు జారీయ్యాయి. ఈ ఆరోపణలతో తెలంగాణ క్రికెట్ రాజకీయమయమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి.తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆయన చేసిన ఆరోపణలు హై ప్రొఫైల్. హెచ్‌సీఏలో క్విడ్‌ప్రోకో డీల్స్ జరిగాయని తేల్చి చెప్పారు. సీఐడీ దర్యాప్తులో ఇప్పటికే అనేక అనుమానాస్పద అంశాలు బయటపడుతున్నాయనీ చెప్పారు.గురువారెడ్డి ప్రకారం, బీసీసీఐ రాష్ట్ర అసోసియేషన్లకు స్పష్టంగా నిబంధనలు తెలిపింది. కానీ హెచ్‌సీఏ మాత్రం వాటిని గాలికొట్టేసింది. కోర్టుల్లో కేసులు వేస్తూ అసోసియేషన్ అధికారికంగా గందరగోళానికి లోనవుతోందని ఆయన విమర్శించారు.

**కమిటీల్లో మంత్రులు ఉండరాదన్నా, కేటీఆర్ కొనసాగారు?**

బీసీసీఐ ఐటీ సబ్‌కమిటీలో కేటీఆర్ సభ్యత్వాన్ని నిలుపుకోవడం ప్రశ్నార్థకమని గురువారెడ్డి చెప్పారు. ఇక రాజ్ పాకాలు, కేటీఆర్ బంధువుని టిక్కెట్ల కాంట్రాక్టు ఇచ్చారని ఆరోపించారు. ఇది బిసిసిఐ నిబంధనలకు

..మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లకు మోడీ, కిషన్ రెడ్డిలే అడ్డు



2

- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లెక్కించలేదు
- ఓట్ల చోరీ భరతం పట్టాలి
- తెలంగాణలోనూ కుట్రలకు పాల్పడుతున్నారు
- కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపం
- 5 నెలలు గడిచినా...బీసీ బిల్లులకు ఆమోదం రాలేదు
- ఖిలాషాపూర్ కోటను మైనింగ్ పేరిట కాలగర్భంలో కలపాలని చూశారు
- కిషన్ రెడ్డి, మోడీలు రిజర్వేషన్లకు అడ్డు
- సీఎం రేవంత్ రెడ్డి

3


## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు లీజుకు ఇచ్చాయి

- పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్న సీఎం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్న ముఖ్యమంత్రి


2

## మోదీకి ఫోన్ చేసిన పుతిన్..

- ఉక్రెయిన్ సమస్యకు శాంతియుత పరిష్కారమే మార్గమని స్పష్టం చేసిన మోదీ
- పుతిన్-ట్రంప్ చర్చలను స్వాగతించిన భారత విదేశాంగ శాఖ
- ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపైనా చర్చ
- ఆగస్టు 21న మాస్కోకు భారత విదేశాంగ మంత్రి జైశంకర్


2

# పెళ్లింట విషాదం

- విద్యుత్ షాక్ తో తండ్రి కొడుకుల మరణం
- చంద్లాపూర్ లో విషాదం
- మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన హరీష్ రావు







3

## నిరుపయోగంగా ఉన్న జన్‌ధన్ ఖాతాలు, యూపీఐ ఛార్జీలపై కేంద్రం క్లారిటీ

- దేశవ్యాప్తంగా 13 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు నిరుపయోగం
- మొత్తం ఖాతాలలో ఇది నాలుగో వంతు అని లోక్‌సభలో కేంద్రం వెల్లడి
- నిరుపయోగ ఖాతాలు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఉత్తర ప్రదేశ్ టాప్
- ఖాతాల పునరుద్ధరణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం
- యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు విధించే ఆలోచన లేదని స్పష్టం
- క్రిప్టోకరెన్సీలు తమ నియంత్రణ పరిధిలోకి రావని ఆర్బీఐ తెలిపినట్లు వెల్లడి



2

## కమిషన్ సర్కార్ గా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం

- సచివాలయంలో కాంట్రాక్టర్ల ధర్నా అవినీతి పాలనకు ఉదాహరణ
- 20% కమిషన్ ఇవ్వడం లేదని చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు ఆపారు
- బడా కంపెనీలకు, క్యాబినెట్ మంత్రుల కంపెనీలకు మాత్రం వేలకోట్ల బిల్లులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ ఆగస్టు 18 (సిద్దిపేట పవర్):**

సచివాలయంలో చిన్న కాంట్రాక్టర్లు సోమవారం ధర్నాచేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంట్రాక్టర్లు స్వయంగా సీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేయడం రాష్ట్ర ప్రభుత్వ పాలనకు నిదర్శనం అని కేటీఆర్ అన్నారు. వేలకోట్ల రూపాయల ముడుపుల కోసం బడా కాంట్రాక్టర్లకు, క్యాబినెట్ లోని మంత్రుల కంపెనీలకు బిల్లులు చెల్లిస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కేవలం ముడుపులు

..మిగతా 3లో

## అన్యాయం జరిగితే పోరాటమే మార్గం

- ఆ పోరాటం ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలి
- మొఘలులు, బ్రిటిష్ పాలనలో దేశంపై ఎన్నో దాడులు
- మహిళలపై అత్యాచారాలు, అన్యాయాలకు పాల్పడ్డారు
- వారికి వ్యతిరేకంగా సర్వాయి పాపన్న పోరాడారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు


2


# హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవితలది కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి

విరుద్ధమని స్పష్టం చేశారు.గురువారెడ్డి ఆరోపించిన మరో కీలక విషయం - ఆడిట్ రిపోర్టులపై జరిగిన మోసం. పదేళ్లుగా ఒకే ఆడిట్ రిపోర్టుని కాపీ పేస్ట్ చేస్తూ హెచ్‌సీఏలో ఆర్థిక మోసాలు జరిగాయని తెలిపారు. ఇది బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని అన్నారు.ప్రతి సంవత్సరం క్లబ్బుల అభివృద్ధి కోసం రూ. 6.10 కోట్లు కేటాయించబడుతున్నాయట. కానీ ఆ క్లబ్బుల్లో కొన్ని అసలు టీమ్‌లు లేకపోయినా నిధులు వచ్చాయని గురువారెడ్డి ఆరోపించారు. ఇది నిధుల దుర్వినియోగమే అని స్పష్టంగా చెప్పారు.

**పరిపాలన వ్యయానికి నెలకు రూ. 12 కోట్లు?**

హెచ్‌సీఏ పరిపాలన ఖర్చులకే నెలకు రూ. 12 కోట్లు వెచ్చించారట. “అంత మొత్తం ఏ ఖర్చులకు వెళ్తుంది?” అనే ప్రశ్నను గురువారెడ్డి ఎత్తి చూపారు. సరైన లెక్కలు లేవని, ఖర్చులపై స్పష్టత లేదని విమర్శించారు.సీఐడీ దర్యాప్తుతో పాటు, బీసీసీఐ కూడా ఈ వ్యవహారంపై నిఘా పెట్టినట్టు సమాచారం. హెచ్‌సీఏలో జరిగిన అవినీతి, నిధుల దుర్వినియోగం, రాజకీయ ప్రమేయం వంటి అంశాలపై తేలికగా వదలే పరిస్థితి కాదనిపిస్తోంది.






# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు లీజుకు ఇచ్చాయి

- పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్న సీఎం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్ ఆగస్టు 18 (సిద్దిపేట పవర్):**


గత ప్రభుత్వాలు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను మైనింగ్ లీజుకు ఇచ్చాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తద్వారా జనగామ జిల్లాలోని ఖిలా షాపూర్ కోటను కాలగర్భంలో కలిపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పాపన్న విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారని అన్నారు. చరిత్ర కలిగిన కోటలను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని రేవంత్ రెడ్డి తెలిపారు. గాంధీ కుటుంబం ఈ దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మా గాంధీ నిరూపించారని ఆయన అన్నారు.

ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని ఆయన గుర్తు చేశారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే ఉద్దేశంతో సోనియా గాంధీ పదవులు త్యాగం చేశారని ప్రశంసించారు. భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించిందని వ్యాఖ్యానించారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో కులగణన సర్వే చేశామని, అందులో తప్పులుంటే చూపాలని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరామని ఆయన గుర్తు చేశారు. తప్పులు చూపితే క్షమాపణ కూడా చెబుతానని చెప్పానన్నారు.

రాజకీయ ప్రయోజనాల కోసం కులగణనను తప్పుపట్టవద్దని విజ్ఞప్తి చేశారు. దీనిని తప్పుపడితే బహుజనులకు వందేళ్ల వరకు న్యాయం జరగదని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఐదు నెలలుగా పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు. బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీలు కలిపితే రిజర్వేషన్లు 70 శాతానికి చేరుకుంటాయని అన్నారు. కానీ గత ప్రభుత్వం తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా చట్టం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన చట్టమే ఇప్పుడు అడ్డంకిగా మారిందని ఆరోపించారు.



# పేదింటి ఆడబిడ్డకుపుస్తె మట్టెలు పంపిణీ

**దుబ్బాక సిద్దిపేట పవర్ ఆగస్టు 18 ప్రతినిధి**

తాజా మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి దుబ్బాక మునిసిపల్ చెల్లాపూర్ వార్డు లో ప్రజల కోసం ప్రజల గురించి నిత్యం పరితపించే నాయకులు .తాజా మజి కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి .నేడు సోమవారం ఉదయం బి.ఆర్.యస్ మూడవ వార్డు అధ్యక్షులు కంకణాల దేవయ్య చిన్న కూతురు వివాహానికి పుస్తె మట్టలు అందజేశారు . అనంతరం గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి మాట్లాడుతూ పెదింటి ఆడబిడ్డ లకు తన వంతు సహాయంగా నిలబడి నూతన వధువులకు అందజేసి వారికి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వారు నూతన వధువులను కోరారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఒగ్గు రాములు,కొండే దేవి రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# ఆఫీసు సర్కారీ.. కాంగ్రెస్ సవారీ.. ప్రజాధనంతో ట్రోలింగ్ పైత్యం!

మొదటిపేజీ తరువాయి

పేరుతో పొలిటికల్ కన్సల్టెన్సీని ఏర్పాటు చేసినట్టు పేర్కొంటున్నారు. ఇక్కడినుంచి 4 సోషల్ మీడియా పేజీలు నడుస్తున్నాయని, ఇందులో కేటీఆర్ లక్ష్యంగా విషప్రచారం చేస్తున్నారని చెప్తున్నారు. చాకిరేవు, తెలంగాణ గళం, శతాగ్నికొడుకులు, ఆపన్నహస్తం పేర్లతో ఖాతాలు ఈ భవనం నుంచే నడుస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రజల కోసం అభివృద్ధి ప్రణాళికలు రచించాల్సిన చోట ప్రతిపక్ష పార్టీ నేతల వ్యక్తిత్వాన్ని హననం చేసే పోస్టులు సృష్టిస్తూ మాయని మచ్చ తెస్తున్నారు.

**టెక్నాలజీ పక్కదారి..**

నాంపల్లిలోని హాకా భవన్‌లో టీఎస్‌టీఎస్ (తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్) కార్యాలయం ఉన్నది. సాంకేతిక సేవలు అందించాల్సిన ఈ కార్యాలయంలో టెక్నాలజీ పక్కదారి పట్టిందని, నకిలీ సోషల్ మీడియా ఖాతాలకు, ఫేక్ న్యూస్‌కు కేరాఫ్‌గా మారిందని సమాచా రం. టీఎస్‌టీఎస్ ఉన్నతస్థాయి వ్యక్తి నేతృత్వం లో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి బహిరంగంగానే ఈ విషప్రచారానికి ఒడిగట్టినట్టు పేర్కొంటున్నారు. ఆ వ్యక్తి గతంలో సోషల్ మీడియా చైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన నేతృత్వంలో సోషల్ మీడియా బృందాలు పనిచేస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ భవనం నుంచి మూడు నకిలీ పేజీలు నడుస్తున్నట్టు సమాచారం. తెలంగాణ స్ట్రైక్ పేరుతో నకిలీ వార్తలు, వీడియోలు సృష్టించి ప్రచారం చేస్తున్నారని, పుకారు బ్యాచ్, హస్తవాసి పేరు తో బీఆర్ఎస్ నేతలను లక్ష్యంగా చేసుకొని మీమ్స్, తప్పుడు పోస్టులు సృష్టిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**ఉల్లంఘనల జాతర**

తెలంగాణలో కాంగ్రెస్ కేవలం 1.8% ఓట్ల తేడాతో అధికారం లోకి వచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు విషయం పక్కనపెట్టి ప్రతిపక్షంపై విషప్రచారం, అబద్ధాల ప్రచారమే లక్ష్యంగా కొత్త సంస్కృతికి తెరలేపింది. ప్రభుత్వ కార్యాలయాల నుంచి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వీడియోలు రూపొందించడం, మీమ్స్ తయారుచేయడం, ప్రత్యర్థి పార్టీ నాయకులపై అవమానకర పోస్టులు రూపొందించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని నిపుణులు పేర్కొంటున్నారు.

**ప్రభుత్వ వనరులు పార్టీకి వినియోగమా?**

ప్రజల పన్నులతో నడిచే ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేసే వేదికలుగా ఉండా లి. కానీ ఆ కార్యాలయాలు అధికారంలో ఉన్న ఒక రాజకీయ పార్టీకి సోషల్ మీడియా వేదికలుగా మారుతున్నాయంటే అది పూర్తిగా దుర్వినియోగం కిందకే వస్తుంది. గతంలో ఈ విధమైన చర్యల కారణంగా కొంతమంది అధికారులను సస్పెండ్ చేసిన సందర్భాలున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా ప్రభుత్వ వనరులను పార్టీ ప్రయోజనాల కోసం ఉపయోగించడం వల్ల, ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినే ప్రమా దం ఉన్నది. ప్రభుత్వ వ్యవస్థను పార్టీ వ్యవస్థ గా మార్చే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలివ్వడమే అవుతుంది. ఈ విధమైన చర్యలకు కళ్లెం వేసి బాధ్యులను శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ కంచే చేనుమేసినట్టుగా ప్రభుత్వమే ప్రభుత్వ కార్యాలయాల నుంచి విపక్షాలపై అసత్య వార్తలు తయారు చేసి సోషల్ మీడియాలో దాడులకు దిగడం క్షమించరాని నేరమని రాజకీయ విశ్లేషకులు స్పష్టంచేస్తున్నారు.

**దుర్వినియోగానికి అడ్డుకట్ట పడేనా?**

కేవలం అధికారం చేతిలో ఉన్నదన్న అహంకారం, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేరన్న బరితెగింపుతోనే ఏకంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికార పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్‌పై, ఆ పార్టీ పెద్దలపై దుష్ప్రచారం చేసేందుకు ఏకంగా ఓ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ డిజిటల్ మీడియా మేనేజర్ కలిసి ప్రభుత్వ కార్యాలయాలనే అడ్డాగా చేసుకోవడాన్ని ప్రభుత్వం ఎలా పరిగణిస్తుంది? ఇకనైనా అబద్ధాల ప్రచారానికి అడ్డుకట్ట వేస్తుందా? లేక ప్రోత్సహిస్తుందా ? అనేది వేచి చూడాలి.




**ప్రజాస్వామ్యం ఖూనీ..**

తమది ఇందిరమ్మ పాలన అని, పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తామని అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కాంగ్రె స్ నేతలు ప్రచారం చేస్తున్నారు. సీఎం రేవంత్ మొదలు నేతలంతా రోజూ ఇందిరమ్మ పాలన జపం చేస్తున్నారు. కానీ వాస్తవంలో మాత్రం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మేధావులు మండిపడుతున్నా రు. ఇందుకు 20 నెలల ప్రభుత్వ పాలన లో అన్ని వర్గాలకు జరిగిన అన్యాయమే ఉదాహరణగా పేర్కొంటున్నారు. తమ తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు, ప్రజల దృష్టిని మరల్చేందుకు సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్ష పార్టీల నేతలపై విషప్రచా రం చేసే స్థాయికి దిగజారిపోయారని మండిపడుతున్నారు.

అభివృద్ధి చేసి ప్రజల మెప్పు పొందాల్సింది పోయి, వ్యక్తిత్వాన్ని కించపరచడం ద్వారా ప్రజల్లో బీఆర్ఎస్ నేతలపై ఉన్న అభిమానాన్ని తగ్గించాలనుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను, వనరులను, సాంకేతిక సదుపాయాలను వాడుకొని కాంగ్రెస్‌కు అనుకూలంగా, బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా సోషల్ మీడియా కార్యకలాపాలు నిర్వహించడం అధికార పార్టీ దీనస్థితికి అద్దం పడుతున్నదన్నారు. ప్రజల పన్నులతో నడిచే కార్యాలయాలను సొం తానికి ఎలా వాడుకుంటారని నిలదీస్తున్నారు. ఇది పూర్తిగా అధికార దుర్వినియోగమేనని స్పష్టంచేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# నిరుపయోగంగా ఉన్న జన్‌ధన్ ఖాతాలు, యూపీఐ ఛార్జీలపై కేంద్రం క్లారిటీ

- దేశవ్యాప్తంగా 13 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు నిరుపయోగం
- మొత్తం ఖాతాలలో ఇది నాలుగో వంతు అని లోక్‌సభలో కేంద్రం వెల్లడి
- నిరుపయోగ ఖాతాలు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఉత్తర ప్రదేశ్ టాప్
- ఖాతాల పునరుద్ధరణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం
- యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు విధించే ఆలోచన లేదని స్పష్టం
- క్రిప్టోకరెన్సీలు తమ నియంత్రణ పరిధిలోకి రావని ఆర్బీఐ తెలిపినట్లు వెల్లడి

**హైదరాబాద్ ఆగస్టు 18 (సిద్దిపేట పవర్):**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన (పీఎంజేడీవై) పథకానికి సంబంధించి ఒక కీలక విషయం వెలుగుచూసింది. దేశవ్యాప్తంగా తెరిచిన మొత్తం జన్ ధన్ ఖాతాలలో దాదాపు నాలుగో వంతు ఖాతాలు నిరుపయోగంగా మారాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

పంకజ్ చౌదరి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఏడాది జూలై 31 నాటికి దేశంలో మొత్తం 56.03 కోట్ల జన్ ధన్ ఖాతాలు ఉండగా, వాటిలో ఏకంగా 13.04 కోట్ల ఖాతాలు నిరుపయోగంగా ఉన్నాయి. నిరుపయోగ ఖాతాలు అత్యధికంగా ఉత్తర ప్రదేశ్‌లో 2.75 కోట్లు ఉండగా, ఆ తర్వాత బీహార్‌లో 1.39 కోట్లు, మధ్యప్రదేశ్‌లో 1.07 కోట్ల ఖాతాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మార్గదర్శకాల ప్రకారం, ఒక ఖాతాలో రెండేళ్లకు పైగా ఎలాంటి లావాదేవీలు జరగకపోతే దానిని నిరుపయోగ ఖాతాగా పరిగణిస్తారు.

ఈ ఖాతాలను తిరిగి క్రియాశీలకంగా మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. నిరుపయోగంగా ఉన్న ఖాతాలకు కూడా ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) నిధులను జమ చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా, ఖాతాదారులకు ప్రతి మూడు నెలలకోసారి లేఖలు, ఈమెయిల్స్ లేదా ఎస్ఎంఎస్‌ల ద్వారా సమాచారం అందించి, ఖాతాలను యాక్టివేట్ చేసుకోవాలని సూచిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా జూలై 1న ప్రారంభమైన "గ్రామ పంచాయతీ స్థాయి శాచురేషన్ క్యాంపెయిన్" సెప్టెంబర్ 30 వరకు కొనసాగుతుందని, రీకేవైసీ ద్వారా ఖాతాలను పునరుద్ధరించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. ఇదే సందర్భంగా, యూపీఐ లావాదేవీలపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు విధించే ప్రతిపాదన లేదని పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. అలాగే, క్రిప్టోకరెన్సీలు, క్రిప్టో ఆస్తులు తమ నియంత్రణ పరిధిలోకి రావని ఆర్బీఐ తెలిపిందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, గోల్డ్ లోన్లకు సంబంధించిన నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులతో పాటు ఎన్‌బీఎఫ్‌సీలలో కూడా స్వల్పంగా పెరిగాయని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు.







# సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాలకు మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ జాతీయ సేవా పురస్కారం

**ఈ నెల 24న రావులపాలెంలో ప్రధానం**

**విశాఖపట్నం,ఆగష్టు 18(సిద్దిపేట పవర్ ):**డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ జాతీయ సేవా పురస్కారం2025నకు నగరానికి సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాల హేమసుందరరావు ఎంపికయ్యారు. ఈ అవార్డును హేమసుందర్ ఈ నెల 24 ఆదివారం ఉదయం రావులపాలెంలోని సీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే అవార్డుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథులచే అందుకోనున్నారు. వివిధ రంగాలలో సమాజానికి సేవలు అందిస్తున్న సేవాపరులకు మదర్ థెరిస్సా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ సేవా పురస్కారం 2025 ప్రముఖులచే ప్రధానం చేయనున్నట్లు ఆ సంస్థ అదినేత డా,దిడ్ల కిషోర్ తెలియజేసారు. అందులో భాగంగా డా. నేమాల విశాఖ జిల్లాలో పాత్రికేయునిగా గత మూడు దశాబ్దాలకు పైగా సమాజానికి అందిస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు డా.దిడ్ల కిషోర్ తెలిపారు.



# మోదీకి ఫోన్ చేసిన పుతిన్..

- ఉక్రెయిన్ సమస్యకు శాంతియుత పరిష్కారమే మార్గమని స్పష్టం చేసిన మోదీ
- పుతిన్-ట్రంప్ చర్చలను స్వాగతించిన భారత విదేశాంగ శాఖ
- ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపైనా చర్చ
- ఆగస్టు 21న మాస్కోకు భారత విదేశాంగ మంత్రి జైశంకర్

**హైదరాబాద్ ఆగస్టు 18 (సిద్దిపేట పవర్):**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై జరుగుతున్న శాంతి చర్చల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కాలో జరిగిన సమావేశం ముఖ్య వివరాలను, తన విశ్లేషణను మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా, ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ మొదటి నుంచి విశ్వసిస్తోందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ దిశగా జరిగే అన్ని ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ ఫోన్ కాల్ అనంతరం ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్ ఫోన్ చేసినందుకు, అలస్కాలో ట్రంప్‌తో జరిగిన సమావేశం వివరాలను పంచుకున్నందుకు ధన్యవాదాలు. ఉక్రెయిన్ సమస్యకు శాంతియుత పరిష్కారం కోసం భారత్ నిలకడగా పిలుపునిస్తోంది. ఈ విషయంలో జరిగే అన్ని ప్రయత్నాలకు మద్దతిస్తుంది. రాబోయే రోజుల్లో మా మధ్య చర్చలు కొనసాగుతాయని ఆశిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ సంభాషణలో ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక, ప్రాధాన్యత కలిగిన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పలు ద్వైపాక్షిక అంశాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నారు.



గత వారం అలాస్కాలోని ఆర్కిటిక్ వారియర్ కన్వెన్షన్ సెంటర్‌లో పుతిన్, ట్రంప్ మధ్య దాదాపు మూడు గంటల పాటు చర్చలు జరిగాయి. ఈ భేటీలో కొంత పురోగతి సాధించినప్పటికీ, తక్షణమే కాల్పుల విరమణపై ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ఈ చర్చలపై భారత విదేశాంగ శాఖ కూడా స్పందిస్తూ, "పుతిన్, ట్రంప్ మధ్య జరిగిన సమావేశాన్ని భారత్ స్వాగతిస్తోంది. శాంతి స్థాపనలో వారి నాయకత్వం ప్రశంసనీయం. చర్చలు, దౌత్యం ద్వారానే ముందుకు సాగడం సాధ్యం" అని ఒక ప్రకటనలో తెలిపింది.

కాగా, ఈ నెల 8వ తేదీన కూడా పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, ఉక్రెయిన్ పరిణామాలపై చర్చించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, ఈ నెల 21న భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాస్కోలో పర్యటించనున్నారు. అక్కడ రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో సమావేశమై వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక సహకారంపై జరిగే అంతర్ ప్రభుత్వ కమిషన్ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి.

# అన్యాయం జరిగితే పోరాటమే మార్గం

- ఆ పోరాటం ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలి
- మొఘలులు, బ్రిటిష్ పాలనలో దేశంపై ఎన్నో దాడులు
- మహిళలపై అత్యాచారాలు, అన్యాయాలకు పాల్పడ్డారు
- వారికి వ్యతిరేకంగా సర్వాయి పాపన్న పోరాడారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**హైదరాబాద్ ఆగస్టు 18 (సిద్దిపేట పవర్):**

ఎక్కడ అన్యాయం జరిగినా దానికి పోరాటమే మార్గమని, ఆ పోరాటం ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంరలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని బీజేపీ ఓబీసీ మోర్చా, గీత కార్మికుల సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాగా రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో మొఘల్ సామ్రాజ్యం కాలంలో, తరువాత బ్రిటీష్ పాలనలో దేశంపై ఎన్నో దాడులు జరిగాయని పేర్కొన్నారు. మహిళలపై అత్యాచారాలు, అన్యాయాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఇలాంటి ఘటనలకు వ్యతిరేకంగా పోరాడేందుకు సర్వాయి పాపన్న గౌడ్ వీరుడిగా అవతరించారని కొనియాడారు. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పెత్తందారీ వ్యవస్థను ఎదిరించి ధైర్యంగా నిలబడ్డారన్నారు. పాపన్న గౌడ్ పోరాటాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాం. ఆ డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి విగ్రహం ఏర్పాటుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నట్లు రాంచందర్ రావు స్పష్టంచేశారు. ఆపై ట్యాంక్ బండ్ వద్ద సైతం పాపన్న గౌడ్ చిత్ర పటానికి రాంచందర్ రావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరనం ముచ్చింతల్ లో చిన్న జీయర్ స్వామి ఆశీస్సులను రాంచందర్ రావు తీసుకున్నారు. ఇదిలా ఉండగా రామంతపూర్ గోఖలే నగర్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో జరిగిన ఘోర విద్యుత్ షాక్ ఘటనలో మృతిచెందిన కుటుంబాలను రాంచందర్ రావు పరామర్శించారు. ఆసుపత్రి నుంచి ఇంటికి తరలించిన కృష్ణ యాదవ్, సురేష్ యాదవ్ మృతదేహాలకు నివాళులర్పించారు.



## కమిషన్ సర్కార్ గా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఇవ్వడం లేదన్న ఏకైక కారణంతో చిన్న కాంట్రాక్టర్లను ముప్పు తిప్పలు పెడుతుందని విమర్శించారు. గతంలో డిప్యూటీ సీఎం ఛాంబర్ ముందు కాంట్రాక్టర్ల నిరసనలు, నేడు సీఎం కార్యాలయం ఎదుటే ధర్నా రేవంత్ రెడ్డి పాలనను తేటతెల్లం చేస్తోందని వ్యాఖ్యానించారు. 20 శాతం కమిషన్లు ఇవ్వలేని చిన్న కాంట్రాక్టర్లు చివరకు ప్రభుత్వ సచివాలయంలో ధర్నాకు దిగడం, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పాలనకు నిదర్శనం అన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం గత ప్రభుత్వం చేపట్టిన మన ఊరు-మన బడి వంటి ప్రజా సంక్షేమ పథకాలపై పని చేసిన వారికి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం కాంగ్రెస్ సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న ప్రభుత్వ కార్యక్రమాల కోసం కాంట్రాక్టు చేసిన చిన్న కాంట్రాక్టులను పక్కనపెట్టి బడా కాంట్రాక్టర్ల బిల్లులు మెరుపు వేగంతో చెల్లిస్తుందని మండిపడ్డారు. ఢిల్లీకి వేలకోట్ల రూపాయల బ్యాగులు పంపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దగ్గర డబ్బు ఉంది కానీ చిన్న కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపునకు నిధులు లేవనడంపై మండిపడ్డారు. 20 నెలల పాలనలోనే 2.20 లక్షల కోట్ల అప్పు చేసిన ప్రభుత్వం, 420 ఎన్నికల హామీలలో ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ఇన్ని లక్షల కోట్ల రూపాయలను ఏం చేశారని ప్రశ్నించారు. తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చిన్న కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించకపోతే బాధిత



కాంట్రాక్టర్లతో కలిసి బీఆర్ఎస్ కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరించారు.

**కాంగ్రెస్ అసమర్థతతోనే తరలిపోతున్న పరిశ్రమలు గుజరాత్ కు తరలిన రూ.2,800 కోట్ల 'కేన్స్'పెట్టుబడి**

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలతోనే తెలంగాణకు రావాల్సిన భారీ పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎంతో శ్రమించి రాష్ట్రానికి తీసుకొచ్చిన రూ.2,800 కోట్ల పెట్టుబడి, 2 వేల ఉద్యోగాల సామర్థ్యం గల 'కేన్స్' టెక్నాలజీ' సెమీకండక్టర్ల పరిశ్రమ కాంగ్రెస్ సర్కార్ అసమర్థత కారణంగా గుజరాత్‌కు తరలిపోవడం అత్యంత బాధాకరమన్నారు. వరుసగా పరిశ్రమలు తరలిపోతున్నా ఇప్పటివరకు రేవంత్ రెడ్డి కనీసం స్పందించడం లేదన్నారు. కాంగ్రెస్ అవినీతి, అసమర్థ పాలన కారణంగానే రాష్ట్రం విడిచి కంపెనీ వెళ్లిపోయిందని విమర్శించారు.

## బీసీ రిజర్వేషన్లకు మోడీ, కిషన్ రెడ్డిలే అడ్డు

- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లెక్కించలేదు
- ఓట్ల చోరీ భరతం పట్టాలి
- తెలంగాణలోనూ కుట్రలకు పాల్పడుతున్నారు
- కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపం
- 5 నెలలు గడిచినా...బీసీ బిల్లులకు ఆమోదం రాలేదు
- ఖిలాషాపూర్ కోటను మైనింగ్ పేరిట కాలగర్భంలో కలపాలని చూశారు
- కిషన్ రెడ్డి, మోడీలు రిజర్వేషన్లకు అడ్డు
- సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ఆగస్టు 18 (సిద్దిపేట పవర్):** బీసీ రిజర్వేషన్ల కు మోడీ, కిషన్ రెడ్డిలే అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం... దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో తాము చేసి చూపించామన్నారు. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించామన్నారు.

కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా తేల్చామన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధితో పాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపామన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారిందని,

అందుకే చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపితే, గవర్నర్ రాష్ట్రపతికి పంపించారన్నారు. 5 నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా చేశామన్నారు. బహుజనుల కోసం బీజేపీ, బీఆరెస్ ఆ ధర్నాకు ఎందుకు రాలేదు? అని ప్రశ్నించారు.

బీసీ రిజర్వేషన్లను కిషన్ రెడ్డి, మోదీ లు ఎందుకు అడ్డుకుంటున్నారో? అర్థం కావడం లేదన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదన్నారు. ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు? అని మండిపడ్డారు.

ఓట్ల చోరీల భరతం పట్టాల్సిన అవసరం ఉన్నదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ...తెలంగాణ లోనూ ఓట్ల చోరీకి బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. దొంగ ఓట్లతో, కుట్రలు కుతంత్రాల ద్వారా కాంగ్రెస్ ను ఓడించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ఎన్నికల కమిషన్ నాలుగు నెలల్లో కోటి ఓట్లు నమోదు చేసిందని,ఇది ఎలా సాధ్యమని సీఎం ప్రశ్నించారు. దొంగ ఓట్లతోనే బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. దేశ నలుమూలలా ఓట్ల చోరీ జరుగుతుందన్నారు. బీహార్ లో 65 లక్షల ఓట్లను తొలగించారన్నారు. బ్రతికున్న వాళ్లను చనిపోయినట్లు చూపారన్నారు. దీనిపై ప్రజలంతా ఏకమై ఫైట్ చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. అప్పుడే ప్రజాస్వామ్యాన్ని రక్షించవచ్చన్నారు. ఇక బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు



సర్దార్సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటను మైనింగ్ పేరుతో చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసిందన్నారు. అప్పుడు తామంతా వెళ్లి కోటను కాపాడి, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చామన్నారు.

ప్రపంచంలోనే మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దే నాయకత్వాన్ని గాంధీ కుటుంబం అందించిందన్నారు. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారన్నారు. ఆ సందర్భంగా కులగణన చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారన్నారు. గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలా శాసనం అని గుర్తు చేశారు. ఇక నాగ్ పూర్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ లో బీసీలలో ముస్లింలకు రిజర్వేషన్లను తొలగించగలరా ? అని సవాల్ విసిరారు. 56 ఏళ్లుగా ఇవి అమలు జరుగుతున్నాయని, మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకోవడం సరికాదన్నారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపాలని, కానీ ఆయన సిద్ధాంతాలపై చూపొద్దని కోరారు. సమస్య వచ్చినపుడు పోరాడేందుకు ప్రజల నైతిక మద్దతు ఉండాలన్నారు. విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుందన్నారు. నాణ్యమైన చదువు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. బీసీ బిడ్డలు ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. విగ్రహాలు వర్ధంతులు, జయంతుల కోసం కాదు.. వారి స్ఫూర్తిని రగిలించిందుకే అని వివరించారు. అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## పెళ్లింట విషాదం

- విద్యుత్ షాక్ తో తండ్రి కొడుకుల మరణం
- చంద్లాపూర్ లో విషాదం
- మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన హరీష్ రావు

**హైదరాబాద్ ఆగస్టు 18 (సిద్దిపేట పవర్):**

విద్యుత్ షాక్ తో తండ్రి కొడుకులు మృతి చెందిన విషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని గంగాపూర్ లో సోమవారం జరిగింది. నాలుగు రోజుల క్రితం పెళ్లి జరిగిన ఆ ఇంట్లో తీవ్ర విషాదం నింపింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి చెందిన మూర్తి గజేందర్ రెడ్డి(50) చంద్లాపూర్ గ్రామానికి చెందిన పద్మతో వివాహం జరగగా అక్కడే ఇల్లరికం ఉంటున్నాడు. వీరికి కుమారుడు రాజిరెడ్డి(27), కూతురు సంతోషిలు ఉన్నారు. చంద్రాపూర్లో రంగనాయక సాగర్ రిజర్వాయర్ లో సాగు భూమి ముంపుకు గురికాగా, గంగాపూర్ శివారులో ఎకరం భూమి కొనుగోలు చేసి వ్యవసాయం సాగు చేస్తున్నాడు. ఈ నెల 14న కూతురు సంతోషి పెళ్లి ఘనంగా జరిపించారు. పెళ్లి పనులు పూర్తి కావడంతో సోమవారం తండ్రి, కొడుకులు గంగాపూర్ శివారులో అడవి పందుల బెడద నుంచి మొక్కజొన్న పంటను రక్షించేందుకు వైరు చుడుతున్నారు. ఈ క్రమంలో విద్యుత్ షాక్ తగిలి తండ్రి కొడుకులు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సైఫ్ అలీ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాలను సిద్దిపేట జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీటి పర్యంతమయ్యారు.

**ఇంటికి రాకపోవడంతో..**

తండ్రి, కొడుకులు ఉదయం పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో భార్య పద్మ ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో సమీప రైతులకు ఫోన్ చేసి వారి సమాచారం కొరాగా రైతులు అక్కడికి వెళ్లి చూడగా ఇద్దరు వైర్లు పట్టుకుని పడిపోయి ఉన్నట్లు చెప్పారు. వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతి చెందారు.

**హరీష్ రావు సంతాపం...**

విద్యుత్ షాక్ తో తండ్రి కొడుకుల మృతి పట్ల ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సహాయం కింద రూ. 10 వేలు బీఆర్ఎస్ నాయకుల ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.






## గంభీర్ పూర్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 18 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలోని గంభీర్ పూర్ గ్రామ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి జరుపుకున్నారు. బహుజనుల రాజ్యాధికార పోరాట యోధుడు మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి. తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహా ను బాగుంది స్మరించుకుందాం. నాయకత్వం అంటే ఏమిటో చూపించిన గొప్ప యోధుడు...ముగ్గురు సామ్రాట్లను ఎదుర్కొన్న ధీర వీరుడు... తెలంగాణ మట్టిలో జన్మించిన నిజమైన పోరాట యోధుడు - సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ, మనమందరం ఆ మహానుభావుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లుదాం. ఈ కార్యక్రమాల్లో చేపూరి పరుశరాములు గౌడ్. ఆశనుల్లా దేవా గౌడ్. చేపూరి కృష్ణ గౌడ్. చేపూరి అరవింద్ గౌడ్. నరేందర్ గౌడ్. రామస్వామి గౌడ్. దూలం నారా గౌడ్. కొండ నర్సింలు గౌడ్. బి బీ పేట కిష్టా గౌడ్. సొంటే ప్రసాద్ గౌడ్. చేపూరి భూమా గౌడ్. యాద గౌడ్. దుర్గా గౌడ్ తదితరులు పాల్గొన్నారు




## రెవెన్యూ డివిజన్ సాధనే ఏకైక లక్ష్యం

- చేర్యాల MRO కి మెమొరాండం అందచేత
- జె ఎ సి చైర్మన్ వకుళాభరణం నర్సయ్య పంతులు.

**చేర్యాల, ఆగస్టు 18 (సిద్దిపేట పవర్)** రెవిన్యూ డివిజన్ సాధనకోసం ,ఈ రోజు చేర్యాల మండలంలో జేఏసీ చైర్మన్ వకుళాభరణం నర్సయ్య పంతులు అధ్యక్షతన అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ వెచరేణి గ్రామములో ప్రారంభం జరిగింది. తాడూర్, చిట్యాల, దానంపల్లి, కమలయాపల్లి, అర్జునపట్ల, దొమ్మాట, గుర్జకుంట, చేర్యాల, ఆకునూరు, రాంపూరు గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. జేఏసీ నాయకులు మాట్లాడుతూ చేర్యాల రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోసం 8 సంవత్సరాలనుండి అనేక రకాలుగా పోరాటం చేయడం జరుగుతుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చి మర్చిందు మంత్రి కోమటి టెడ్డి వెంకటరెడ్డి చేర్యాలలో నిరాహార దీక్ష చేసిందు, ఎంపీ చామలకిరణ్ కుమార్ రెడ్డి ఎలక్షన్స్లో మా ప్రభుత్వం రాగానే డివిజన్ ఇస్తాము అని ఓట్లు ఎయించుకొని మాట నిలబెట్టుకోలేక పోయినారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు ఈ ప్రాంత ప్రజలు నమ్మవద్దు అని అన్నారు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కావాలంటే మన ప్రాంత ప్రజలు పార్టీలకు అతీతంగా రాబోవు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడగొట్టాలని పిలుపినిచ్చారు ర్యాలీలో పాల్గొన్నవారు ముస్త్యాల బాలనర్సయ్య, ఆముదాల మల్లారెడ్డి బూరుగు సురేష్ వడ్లకొండ సంజీవులు పుర్మ నారాయణ రెడ్డి భూమిగారి రాజేందర్ ముస్త్యాల నాగేశ్వర్ కర్ణాకర్ వెంకట్ మావో తిరుపతి రెడ్డి మల్లేశం ex amc చైర్మన్ మల్లేశం ఎల్లారెడ్డి సత్తిరెడ్డి సంతోష్ మంద యాదగిరి నవీన్ రెడ్డి, కోతి దాసు, శనిగరం లక్ష్మణ్, శ్రీనివాస్, చుక్కరెడ్డి, దుర్గయ్య, రాళ్ల బండి శశిధర్ పాండు ప్రవీణ్ మానస దుర్గారెడ్డి మధుసూదన్రెడ్డి వెంకటరెడ్డి తిరుపతి గౌడ్, కొండయ్య,శ్రీహరి,తాండ్ర సాగర్, తాండ్ర ఆంజనేయులు మరియు నాయకులు ప్రజాసంఘాలు

## భారీగా కురుస్తున్న వర్షా లకు వివిధ పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండల వ్యాప్తంగా విస్తరంగా కురుస్తున్న వర్షాలతో సాగులో ఉన్న పైర్లలో పలు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు తెలిపారు. జగదేవపూర్ మండలం ఇటిక్యాల్ లో పలు పంటలను పరిశీలించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఈ వానాకాలంలో ఇప్పటివరకు సాధారణ వర్షపాతం 347.9 మి. మీ కాగా అంతకుమించి ఇప్పటికే 487.2 మి. మీ వర్షపాతం నమోదయిందని తెలిపారు. ఈ కారణంగా చేలల్లో నీరు నిలిచినందున ఇప్పటికే సాగు చేసిన పంటల్లో యాజమాన్య పద్ధతులు సక్షరక్షణం చర్యలు గురించి వివరించారు.

1.వరి :నాటిన పొలంలో కాండం తొలిచేపురుగు పురుగు గనుక గమనించినట్లయితే కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరాకు 810 కిలోలు చొప్పున నాటిన 20 నుండి 25 రోజులలోపు వేసుకోవాలి. కాలవల ద్వారా వీలైనంతవరకు నీటిని తీసుకునే ఏర్పాటు చేసుకోవాలి.

2.పత్తి: అధిక వర్షాలకు పత్తిలో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాలి. వీలైనంత త్వరగా భూమిలో తేమను తగ్గించడానికి అంతర కృషి చేయాలి. దీని ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు సాధారణ స్థితికి చేరుకుంటాయి. అధిక వర్షాలకు నల్ల నేలల్లో వేరు తెగులు ఆశించే అవకాశాలు ఉన్నాయి, గమనించి కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బన్డిజం 1 గ్రాము లీటర్ నీటిలో కలిపి మొక్క మొదల్లలో తడపాలి. అధిక వర్షాలకు లేత పసుపు రంగు మారిన మొక్కలకు పోషకాలను



ఆకుల ద్వారా 5 నుండి 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్క వయసును బట్టి 19.19.19 లేదా 13.0.45 నీటిలో కరిగే ఎరువులను పిచికారి చేసినట్లయితే మొక్కలు సాధారణ స్థితికి చేరుతాయి.

3.మొక్కజొన్న : మొక్కజొన్న అధిక తేమను తట్టుకోలేదు చేనులో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపించి అంతర్ కృషి చేయడం ద్వారా మొక్కలు సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉంది. మొక్కలు మోకాలు ఎత్తు దశలో ఉన్న పైరులో కాండం తొలిచే పురుగు గమనించినట్లయితే కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరాకు 3 కిలోలు సుడిలో వేసుకోవాలి. కత్తెర పురుగు గమనించినట్లయితే నివారణకు క్లోరంట్రానిలిప్రోల్ 0.4 మి. మీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటి కలిపి మొక్క సుడిలో పిచికారి చేయాలి.

4.కంది : కందిలో అధిక వర్షాలకు ఫైటోఫారా ఎండు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు మాంకోజబ్ 3 గ్రాముల లేదా మెటలాక్సిల్ 2.0రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల కోసం పనిచేస్తాం

**వీరన్నపేట ఎంపీటీసీ శివ శంకర్ గౌడ్**

**చేర్యాల, ఆగస్టు 18 (సిద్దిపేట పవర్)** బహుజన బందూక్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు వీరన్నపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ జనగామ జిల్లాలోని కిలో షాపురం గ్రామంలో జన్మించిన సర్వాయి పాపన్న నిజాం రాజులకు వ్యతిరేకంగా పోరాడాడు అని, పేద ప్రజల పక్షాన నిలబడి దోపిడీ వ్యవస్థను ఎదిరించాడు అని తెలిపారు..అదే విధంగా ఆయన ఆశయాల కోసం పని చేస్తామని, ఆయన వీరోచిత పోరాటాన్ని ముందు తరాలకు కూడా తెలియజేస్తామని తెలిపారు.. కార్యక్రమంలో బొందుగుల రాజకుమార్, కిష్టయ్య, సత్యనారాయణ,రాములు,నాగయ్య,శ్రీనివాస్, మల్లయ్య, లక్ష్మణ్,ఆరెల్ల విద్యాసాగర్, కర్ణాకర్, రమేష్, మనోజ్, శ్రీనివాస్, మునిని పరుశురాములు, లక్ష్మయ్య, బోడిగం శంకరయ్య, పచ్చిమట్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు..






## నూతన గృహప్రవేశనికి హాజరైన చెరుకు శ్రీనివాస్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 18 ప్రతినిధి**

తొగుట మండలం తుక్కాపూర్ గ్రామం నెవూరి నరేష్ రెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరైన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరియు వారితోపాటు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్నం భూపాల్ రెడ్డి, మల్లా రెడ్డి, TJS రాజిరెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయికుమార్, పాల్గొన్నారు

# యూరియా కోసం పిఏసిఎస్ ముందు రైతుల ఆందోళన..

- యూరియా పంపిణీలో ఏవో చేతివటం
- ఏఓపై రైతులు దాడి చేసేందుకు ప్రయత్నించారు
- ఎస్సై సమక్షంలో సద్దుమనీన ఆందోళన

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 18 ప్రతినిధి**

దుబ్బాక వ్యవసాయ అధికారి ఆధీనంలోనే రైతులకు యూరియా పంపిణీ జరుగుతుంది. ఆయన చెప్పిన వారికి ఎన్నైనా యూరియా బస్తాలు ఇస్తున్నట్లు రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆందోళన భాగంగా దాడి చేసే ప్రయత్నం కూడా చేశారు. ముందస్తుగా దుబ్బాక ఎస్సై కీర్తి రాజ్ సిబ్బంది వచ్చి ఆందోళన చేసే కారణాలు తెలుసుకొని ఎస్ఐ కీర్తి రాజ్ బుధవారం రోజున మూడు లారీలు వస్తాయని రైతులను ఒప్పించి ఆందోళన విరమింపచేశారు. రైతులు మాట్లాడుతూ.. యూరియా కోసం పొద్దంతా ఉన్న ఒక బస్తా కూడా ఇవ్వడం లేదని ఏఈఓ లకు , ఏవోకు తెలిసిన వారికే టోకెన్లు ఇచ్చి సోమవారం వచ్చిన లారీ లోడ్ ను పంపిణీ చేశారన్నారు. జిల్లా కలెక్టర్ మాత్రం యూరియా పట్ల ఇబ్బందులకు గురి చేయొద్దని చెప్పిన మాటలు మండల అధికారులు పెడచెవిన పెడుతున్న విషయం దుబ్బాక యూరియా పంపిణీకి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా రైతులకు సకాలంలో యూరియా అందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు ఆగ్రహ వ్యక్తం చేశారు.










## బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**నంగునూర్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు**

**నంగునూరు ఆగస్టు 18( సిద్దిపేట పవర్ )**

సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నంగునూర్ గ్రామ శాఖ గౌడ సంఘం అధ్యక్షులు జాగీరు ఎల్లగౌడ్ సోసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సోసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ మాట్లాడుతూ పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆధిపత్య అగ్రకుల పాలకులు. బహుజనులను అణగదొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు తొలి బహుజన రాజు. నాడు గోల్కొండ స్వాధీనం చేసుకొని సాటిలేని యుద్ధ నైపుణ్యాలతో బహుజనులను కు లవృత్తులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కోల మహేందర్ గౌడ్, కోలశ్రీధర్ గౌడ్, కోల ఉమాకర్ గౌడ్, బూరుగు నర్సిములు గౌడ్, కోల యాదగిరి గౌడ్, ఖాతా నర్సిములు గౌడ్, ముష్కీర్ పరశురాములు గౌడ్ గోనేపల్లి సిద్దేశ్వర్ గౌడ్, గోనేపల్లి శివగౌడ్, కోల సతీష్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, వంశీ, రాము కోల కనకయ్య గౌడ్ బుర్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో మొదటిస్థాయిలో నిలిచిన దుబ్బాక వంద పడకల ఆసుపత్రి

**ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమ్రా రాజ్ సింగ్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 18 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి రికార్డులను సృష్టించడం, రికార్డులను తిరగ రాయడం అనే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు కొనసాగుతున్నాయి. ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి నేను రాను బిడ్డ అనే విధంగా వైద్యం ఉండేదని, కానీ ఇప్పుడు ఎలాంటి అరుదైన ఆపరేషన్ల కైనా ఆసుపత్రికి వెళ్దాం అనే విధంగా వైద్య సేవలు కొనసాగుతున్నాయి. సిద్దిపేట జిల్లా దుబ్బాక 100 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, వైద్యులు ఆదర్శంగా నిలుస్తూ రికార్డులు తిరగరాస్తున్నారు. కొద్దిరోజుల క్రితం డయాలసిస్ లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన దుబ్బాక ఆసుపత్రి, ఇప్పుడు ఓపి సేవల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం దక్కించుకుంది. ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది కలిసికట్టుగా వైద్య సేవలు అందించడం ద్వారానే రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం జరుగుతుందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమ్రాజ్ సింగ్ తెలిపారు. ఓపి సేవలో 77.02% ఆన్లైన్లో నమోదు చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మెరుగైన వైద్య సేవలు రోగులకు అందజేస్తామని తెలిపారు. పరిసర ప్రాంత రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న మెరుగైన సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కరెంట్ షాక్ మృతులకు రూ.5లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా

- గాయపడిన వారి వైద్య ఖర్చులు ప్రభుత్వానిదే..
- రామంతపూర్ ఘటనపై దర్యాప్తు
- నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు
- గాంధీ లో మంత్రి శ్రీధర్ బాబు

**సికింద్రాబాద్, ఆగస్టు 18 ( సిద్దిపేట పవర్):**

రామంతపూర్ కరెంట్ షాక్ ఘటనలో ప్రాణాలు కోల్పొయిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వనున్నట్లు రాష్ట మంత్రి డి.శ్రీధర్ బాబు ప్రకటించారు. సోమవారం మంత్రి గాంధీ ఆసుపత్రికి చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించారు. గాంధీ మార్చురీ భవనంలోకి వెళ్ళి అక్కడున్న ఐదు మృతదేహాలను చూసి, ఘటన వివరాలను అక్కడున్న పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ...కరెంట్ షాక్ ఘటనలో గాయపడిన వారికి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. మరో 100 మీటర్ల దూరంలో శోభయాత్ర ముగుస్తుందనగా, ఈ ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. దర్యాప్తు నివేదిక వచ్చాకా ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే కాకుండా రాష్ట వ్యాప్తంగా కేబుల్ వైర్లు, కరెంట్ తీగలపై స్పెషల్ డ్రైవ్ చేయాలని నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు. రాబోవు గణేశ్ నవరాత్రోత్సవాల సందర్బంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి వెంట మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి , డీఎమ్ఈ డా.నరేంద్ర కుమార్,గాంధీ సూపరింటెండెంట్ డా.రాజకుమారి, ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఉన్నారు. పోస్టు మార్గం పూర్తయిన తర్వాత ఐదు డెడ్ బాడీలను ఆసుపత్రి సిబ్బంది మృతుల కుటుంబసభ్యులకు అప్పగించారు.





## దుబ్బాకలో ఘనంగా నీలకంఠ శావా ఊరేగింపు...

**- పాల్గొన్న నీలకంఠ కుల బాంధవులు**

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 18: ప్రతినిధి**

దుబ్బాకలోని నీలకంఠేశ్వర సమాజ సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాస చివరి సోమవారం సందర్భంగా నీలకంఠ సంఘ కుల బాంధవులు దుబ్బాక పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శావా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీలకంఠ సమాజం సంఘం అధ్యక్షులు బోడ శ్రీహరి మాట్లాడుతూ... ప్రతి ఏటా శ్రావణ చివరి సోమవారం రోజున నీలకంఠ సమాజం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శావా కార్యక్రమాన్ని సమాజం సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నీలకంఠ ఆలయంలో ఉదయాన్నే పరమ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం భక్తులతో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి పూజా కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నీలకంఠ సమాజం సభ్యులు బ్రహ్మేంద్రర్, ప్రియా మిల్క్ నటరాజ్ తోపాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ జ్యుడీషియల్ రిమాండ్ కు తరలింపు

- గంజాయి వ్యక్తి నుండి ఒక బైక్ సెల్ ఫోన్ స్వాధీనం
- గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, స్థానిక యస్ ఐ. కృష్ణ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** జగదేవపూర్ మండల ఎస్సై కృష్ణారెడ్డి నమ్మదగిన సమాచారం మేరకు తమ యొక్క సిబ్బందితో జగదేవపూర్ గొల్లపల్లి మధ్యలోని కెనాల్ వద్ద బైక్ పైన వెళ్తున్న ఒక వ్యక్తిని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద 700 గ్రాముల ఎండు గంజాయి లభించినది. అతడిని విచారించగా తన పేరు గంగాపురం ప్రసాద్ వట్టిపల్లి గ్రామం జగదేవపూర్ మండలం నివాసిగా తెలిపి అట్టి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మన్యం ప్రాంతం నుండి తీసుకొని వచ్చి హైదరాబాదులో అమ్ముటకు తీసుకొని వెళుతున్నాను అని చెప్పగా వెంటనే పోలీసు వారు అట్టి గంజాయిని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం గజ్వేల్ కోర్టులో హాజరు పరచడం జరిగిందని అన్నారు.అతని వద్ద నుండి సెల్ ఫోన్, ఒక బైకును స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని పట్టడంలో కృషిచేసిన జగదేవపూర్ పోలీస్ సిబ్బంది జనార్ధన్, ఖాజా,శశికాంత్, లింగం, రవి, సత్యనారాయణ, మహేష్ నాగరాజులను గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి అభినందించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు కలిగివున్న వ్యక్తుల సమాచారం ఉంటే దయచేసి పోలీస్ వారికి తెలపగలరని అన్నారు.



## ఆకుల భరత్ వాళ్ళ నాన్న ఆకుల సత్తయ్య ప్రధమ వర్ధంతి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 18 ప్రతినిధి**

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ జనరల్ సెక్రెటరీ ఆకుల భరత్ తండ్రి ఆకుల సత్తయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి "చెరుకు శ్రీనివాస్ రెడ్డి" ఈకార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్,Pacs వైస్ చైర్మన్ కాల్వ నరేష్, దుబ్బాక మండల అధ్యక్షులు కొంగరి రవి, ఉపాధ్యక్షులు కడుదూరి నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లు రామచంద్రారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్, ఐరేని సాయి తేజ గౌడ్, దేవుని రాజు, కీసరి స్వామి, గజ బింకర్ బాలరాజు సోలిపేట ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి.... కుమారుడికి గాయాలు...

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 18 ప్రతినిధి**

:అతివేగంతో, అజాగ్రత్తగా వస్తున్న కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో తండ్రి మృతిచెందగా, కుమారుడికి గాయాలైన ఘటన దుబ్బాక మండలం హబ్సిపూర్ శివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం.....సిద్దిపేటలోని కేసీఆర్ నగర్లో నివాసముండే మంతూరి విఠల్ (55), ఆయన కుమారుడు చంద్రశేఖర్ వ్యక్తిగత పని నిమిత్తం టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై దుబ్బాక వైపు వచ్చి, తిరుగు ప్రయాణంలో సిద్దిపేటకు వెళ్తున్నారు. ఈ క్రమంలో హబ్సిపూర్ విద్యుత్ ఉపకేంద్రం సమీపంలో ఎన్ హెచ్ 765 డీజీ జాతీయ రహదారిపై సిద్దిపేట నుంచి డిచ్పల్లి వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు అతివేగంతో, అజాగ్రత్తగా వస్తూ, వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన తండ్రి, కుమారుడిని స్థానికులు 108 సిబ్బంది సహాయంతో సిద్దిపేట ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు తండ్రిని పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. గాయపడిన కుమారుడు చికిత్స పొందుతున్నాడు .ఈ ఘటనపై మృతుని కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ డిచ్పల్లి మండలం ధర్మారంకు చెందిన అభిమన్యుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## ఆల్బెండజల్ తోనే నులిపురుగుల నివారణ

**డాక్టర్ ఉదయ్ కుమార్.**

**నంగునూరు, ఆగస్టు 18 ( సిద్దిపేట పవర్ )** ఆల్బెండజల్ మాత్రల ద్వారానే నోలిపురుగుల నివారించవచ్చని రాజగోపాల్ పేట పి హెచ్ సి డాక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మాప్ అప్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం నంగునూరు మండలం పాలమాకుల పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలలో అడ్డంకిగా మారిన నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈనెల 11 న మాత్రలు వేసుకొని పిల్లలకు ఈరోజు వేయడం జరిగిందన్నారు. పిల్లల కడుపులో నులి పురుగులు చేరి, రక్తహీనత, ఆకలి మందగించడం, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు ఉత్పన్న మవుతాయని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడంతో కడుపులో నులిపురుగులు నశించి పోయి, ఆరోగ్యవంతమైన జీవనానికి నాంది పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ స్వామి, పాఠశాల ప్రిన్సిపల్ వర్గీస్, కరస్పాండెంట్ సత్యం, ఎఎన్ఎం పద్మ, హెల్త్ అసిస్టెంట్ మహేందర్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు






## గ్రామపంచాయతీలలో స్పెషల్ అధికారుల జాడ ఎక్కడ...???

**కనిపించని స్పెషల్ అధికారులు, గ్రామపంచాయతీలలో కుంటుపడిన పారిశుద్ధ్య సమస్యలు..!!**

**సిద్దిపేట పవర్:**



కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న... ప్రజాక్షేత్రంలో వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు వెళ్లే ధైర్యం చేయలేక గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత స్పెషల్ అధికారుల పాలన అంటూ ప్రజలను మరోసారి మోసం చేస్తూ నేటి వరకు స్పెషల్ అధికారులు కనిపించకుండా కనీసం వారి వారి గ్రామాలలో ఆయా గ్రామానికి ఎవరు స్పెషల్ అధికారీ అనే విషయం కూడా తెలియకుండా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సందర్భంగా కొమురవెల్లి మండల బిఆర్ఎస్ నాయకులు గురవయ్య గౌడ్ మాట్లాడుతూ స్పెషల్ అధికారుల పరిపాలన అంటూ కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుద్ధ్య సమస్యను గాలికి వదిలేసి, ఆరు గ్యారెంటీ ల విషయంలో ప్రజలను ఎలా మభ్యపెట్టిందో సర్పంచ్ పదవీకాలం ముగిసిన తర్వాత స్పెషల్ అధికారుల పరిపాలన అంటూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఉండటం వల్ల గ్రామ పంచాయతీలలో ఎక్కడికి అక్కడ సమస్యలు పేరుకుపోయి బ్లీచింగ్, మురుగునీరు విద్యుత్ దీపాల సమస్యలతో గ్రామపంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దోమల బెడద ఎక్కువ ఉండడంవల్ల ప్రజల అనారోగ్య బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నిస్తూ ప్రజలపై ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు కేసీఆర్ గారి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ప్రజా పాలన అని మార్పుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ చోద్యం చూస్తూ ఉందని ఇదే వైఖరి కొనసాగితే ప్రజాక్షేత్రంలో ప్రజల తిరుగుబాటు తప్పదు అని... హెచ్చరించారు.

## మానభంగం మరియు ఫోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 5 వేల రూపాయల జరిమానా

**పోలీస్ స్టేషన్ భూంపల్లి**

**సిద్దిపేట పవర్ ఆగస్టు 18**



నేరం చేసిన నేరస్తులకు శిక్షలు పడ్డప్పుడే బాధితులకు సరైన న్యాయం జరిగినట్లు నేరం చేసిన నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరు.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ నేరస్తుని వివరాలు పర్స శ్రీనివాస్ తండ్రి రాజయ్య, వయస్సు 48 సంవత్సరములు, గ్రామం ఎనగుర్తి, మండలం దుబ్బాక, జిల్లా సిద్దిపేట. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్ కేసు వివరాలు తెలియపరుస్తూ* భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన ఫిర్యాది తేదీ 16042022 రాత్రి 10:30 గంటలకు తన 14 సంవత్సరాల కూతురు బహిర్భూమికి వెళ్ళగా పై నేరస్తుడు అరవకుండా నోటిలో చున్నీ కుక్కి తన కూతురును అత్యాచారం చేసినాడని ఫిర్యాదిరాలు తేదీ: 18 042022 నాడు దరఖాస్తు ఇవ్వగా భూంపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి తదుపరి పరిశోధన అప్పటి దుబ్బాక సీఐ యం. కృష్ణ, కేసు పరిశోధన ప్రారంభించి పై నేరస్తుని అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగింది. తదుపరి పరిశోధన లో టెక్నికల్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కేసు పరిశోధన పూర్తిచేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ వేయడం జరిగింది. ఆరోజు నుండి ఈరోజు వరకు సిద్దిపేట 1st అడిషనల్ డిస్టిక్ & సెషన్స్ కోర్టులో కేసు విచారణ జరిగింది. ఈరోజు 1st అడిషనల్ డిస్టిక్ & సెషన్స్ జడ్జి శ్రీ జయప్రసాద్ గారు, ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తుని పై నేరం రుజువైన నందున పై నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 5 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. భూంపల్లి ఎస్ఐ హరీష్, దుబ్బాక సీఐ శ్రీనివాస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, కోర్టులో సాక్ష్యం ఎలా చెప్పాలో సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది. పై నేరస్థునికి జైలు శిక్ష పడడానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యస్. ఆత్మ రాములు, తన వాదనలు వినిపించారు, ఎస్ఐ హరీష్, దుబ్బాక సిఐ శ్రీనివాస్, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, కోర్టు కానిస్టేబుల్ అంజిరెడ్డి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, లోకేష్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది సౌమ్య, హరిత, కీలక పాత్ర వహించారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారు కేసు ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని అభినందించారు. త్వరలో సన్మానించి నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు.

## బాట లక్ష్మి నర్సింహ్మా స్వామి ని దర్శించుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం** మార్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో వెలసిన బాట లక్ష్మి నర్సింహ్మా స్వామి ని దర్శించుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజలందరూ పాడి పంటలతో సమృద్ధిగా సుభిక్షంగా ఉండాలని అన్నారు. విరితోపాటుగా నాచారం డైరెక్టర్ సంతోష్ పంతులు కొండపోచమ్మ డైరెక్టర్ ఆశయ్య మాజీ ఎంపీపీ ఎంబరి రాంచంద్రం సిద్దిపేట యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ బోనారి రాజు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# వైభవంగా భవాని రామలింగేశ్వర ఆలయ 25వ వార్షికోత్సవం

**మహాదేవభట్ల ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో గూడ ప్రశాంతి -దేవేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా శివపార్వతుల కల్యాణం**

**సిద్దిపేట పవర్:**

కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట గ్రామం లో భవాని రామలింగేశ్వర ఆలయ 25 వార్సికోత్సవ వేడుకలు, నంది పునః ప్రతిష్ట వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండుతుడు మహాదేవభట్ల ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో గూడ ప్రశాంతి దేవేందర్రెడ్డి దంపతుల చేతుల మీదుగా శివపార్వతుల కల్యాణం భక్తుల హర్షద్వానాల మధ్య కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందశర్మ మాట్లాడుతూ లోక కాల్యాణార్ధం శివపార్వతుల కల్యాణం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, వేదపండితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.















## బాట లక్ష్మి నర్సింహ్మా స్వామి నీ చల్లని చూపు ప్రజలందరి పై ఉండాలి

**దర్శించుకున్న గజ్వెల్ బీ ఆర్ యస్ ఇంచార్జి బూరుగుపల్లి ప్రతాప్ రెడ్డి**



**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :**గజ్వెల్ నియోజకవర్గం మార్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో వెలసిన అతి పురాతన ఆలయం బాట లక్ష్మి నర్సింహ్మా స్వామి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీ బాట లక్ష్మి నర్సింహ్మా స్వామి ఆలయం ఇక్కడ 500 వందల సంవత్సరాల పూర్వం నుండి నెలకొన్నదని పూర్వికులు నమ్మదగిన సమాచారం చరిత్ర ఉన్నదని అన్నారు. మొదటగా హోమం నవ గ్రాహ విగ్రహాలు ప్రతిష్ట చేశారని అన్నారు. వర్షాలు బాగా కురియాలని పాడి పంటలు బాగా పండాలని అష్ట ఆయురారోగ్యాలతో ప్రజలు వర్ధిల్లాలని సుభిక్షంగా ఉండాలని అన్నారు. వీరితో పాటుగా జడ్పీటీసీ ఎంబారి రాంచంద్రం పరుశురాం బీ ఆర్ యస్ నాయకులు అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఎంపీపీఎస్ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత

**చేర్యాల, ఆగస్టు 18 (సిద్దిపేట పవర్)**




చేర్యాల ఆకునూర్ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఎంపీపీఎస్ లో ఉత్తీర్ణత సాధించిన 3,4,5వ తరగతి విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు ఎన్ఆర్ఐ సోమిరెడ్డి రామకృష్ణారెడ్డి వారసుల సహకారంతో సోమవారం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు అయోధ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులచే చక్కటి నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు విద్యార్థులు సహకరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పరీక్షల్లో చదువులో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు పోటీపడి చదువుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడం సంతోషకర విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, రాజయ్య, రాధాబాయి, సరోజినీ దేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అందె అశోక్, కోతి దాసు, సూర రాజు, సూర సంపత్, పులిగిళ్ల సంపత్, కే.యాదగిరి, కోయినేని శ్రీనివాస్, తొట్టే రమేష్, ఉడుత విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## దౌలాపూర్ అంగన్వాడీ కేంద్రం లో సామూహిక శ్రీ మంతాలు



**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** గజ్వెల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 2లో మంత్రి పుష్ప ఆధ్వర్యంలో సామూహిక శ్రీ మంతాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం ప్రతి మహిళా గర్భం దాల్చిన నుండి అంగన్వాడీ కేంద్రం ను సంప్రదించాలని తల్లి బిడ్డ క్షమంగా ఉంటుందని అంగన్వాడీ కేంద్రం అందించే ఆహారం బలం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ యన్ ఎం స్వప్న ఆశ వర్క్ వి పద్మావతి పిల్లలు తల్లులు తదితరులు ఉన్నారు.

## రెండు రోజులు భారి నుంచి అతి భారీ వర్షాలు

**సిద్దిపేట పవర్ సిద్దిపేట ఆగస్టు 18**



సోమవారం సాయంత్రం వర్గల్ మండలం అంబర్ పేట గ్రామ కాన్ చెరువు, వేలూరు గ్రామం లోనీ రంగం చేరువు, సామల పల్లి గ్రామంలోని సామల చెరువు మత్తడి దూకి రోడ్లపైకి నీరు చేరిన ప్రాంతాలను ములుగు మండలం లోని తునికి బొల్లారం గ్రామంలోని అయ్యప్ప చెరువు నిండి ముంపునకు గురైనా నివాసాలను పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ రోజు రాత్రి వేళల్లో మరియు రేపటి రోజు సైతం జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. వరద వస్తున్న ప్రాంతాల్లో వరద ఉధృతి ఇంకను పెరిగే అవకాశం ఉంది. జిల్లాలోని ప్రజలు పొలాల్లో ఉన్న ఆవులు, గేదెలు, మేకలు ఉండకుండా చూసుకోవాల్సిందిగా, పాత ఇండ్లలో ఎవరు నివసించకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులు శాటింపు చేయించాలని తెలిపారు. నీరు ఎటు వెళ్ళాక రోడ్డుపై అక్కడ అగు తున్న ప్రదేశాల్లో జెసిబి పెట్టి కాలువలు తీసి నీరు వెళ్ళే విధంగా చెయ్యాలని కి ఎంపీడీవోలు ఆదేశించారు. అవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. లో లెవెల్ వంతెనల నుండి నీరు వెళ్తే రాకపోకలు నిలిచిపోయేలా అలాగే శిధిలావస్థ లో ఉన్న వంతెనలను సైతం ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు..

## సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం పక్కన గల బస్తి దవాఖానను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు.

**సిద్దిపేట పవర్ ఆగస్టు 18**

అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి లీవ్ లెటర్ లు చెక్ చేశారు. డిప్యూటెషన్ లు రద్దు చేశామని దవాఖాలకు వచ్చి రోగులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోగల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం సమయం 9.26 గంటలు ఐనను ఫీల్డ్ స్టాఫ్ నవీన్ కుమార్ తప్ప ఆసుపత్రిలో ఎవ్వరు లేనందున ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ డిప్యూటేషన్లు రద్దు చేశామని తెలిపారు. ఆసుపత్రిలోపల శుబ్రంగా లేదని బయట చెత్త చెదారం బకెట్ లో నీటి నిల్వ ఉండడం చూసి అసహనం వ్యక్తం చేసి అటెండర్ ఫక్రుద్దీన్ పైన కఠిన యాక్షన్ తీసుకోవలసిందిగా డి ఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ ద్వారా తెలిపారు. సమయపాలన పాటించకుండా మీ ఇష్టానుసారం విధులు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు

